మాది చిన్న పెంకుటిల్లు. మా తాత స్వతంత్రపోరాటంలో పాల్గొన్నారట. ఆయన గాంధీగారి భక్తులట. నా చిన్నప్పుడు మా ఇంటినిండా గాంధీ, నెహ్రూ, గోఖలే, లజపత్‌రాయ్ మొదలైనవాళ్ల ఫొటోలుండేవట. మా తాతగారు గతించాక మా నాన్న వాటన్నిటినీ మూటకట్టి ఒక పెట్లో పెట్టించారు. కానీ గాంధీ బొమ్మ అలా పెట్లో పెట్టడానికి వీలు కాలేదు. అది ఫొటో కాదు, పెయింటింగు. ఆరడగులు పొడవు, రెండడుగుల వెడల్పూ ఉంది. ఆరంగుళాల ఫ్రేముతో, వెనకాల చెక్క, ముందు అద్దంతో బిగించిన ఆ చిత్రం ఇంట్లో మధ్య గదిలో వేలాడుతూ అలానే ఉండిపోయింది.



**మా** తండ్రి గతించాక దాన్ని తీసి మరెక్కడైనా దాచుదామనుకున్నాను కానీ, ఇంకెక్కడా జాగా లేదు. గోడకు అలానే వదిలేశాను. అంచేత మేం గాంధీగారితో కలిసే బతికేస్తున్నాం.

ఆ చిత్రాన్ని గోడకు వేలాడదీసిన మేకు రూపాయి కాసంత బుర్రతో బయటకు నాలుగంగుళాలుంది. ఇంట్లో అందరమూ దాన్ని గాంధీమేకు అనడం పరిపాటయిపోయింది. దానికే ఇంట్లో పిల్లల వాటర్ బాటిల్సూ, కాసిని బట్టలూ తగిలించేస్తూ ఉంటాం. ఎప్పుడైనా నా చొక్కా వెదుక్కుంటుంటే మా శ్రీమతి "గాంధీ మేకుకు తగిలించారేమో చూడండి!" అంటుంది. గాంధీ

# డా॥ బి.ఎస్.ఎన్.మూర్తి గాంధీ మేకు

చిత్రాన్ని నామోసుతో కప్పయిడం ఇష్టం లేకపోయినా తప్పదు మర్ని

ఒకరోజు రామదాసు హడావుడిగా వచ్చాడు. అతడు చిన్నప్పుడు మా స్కూల్లో నాతోనే చదువుకునేవాడు. చదువు మధ్యలో ఆపేశాడు. కొన్నాళ్లు చింతపండు బిజినెస్సూ, మరికొన్నాళ్లు బెల్లం బిజినెస్సూ చేశాడు. ఏదీ సరిగ్గా చెయ్యలేదు. కొంచెం డబ్బున్నవాడే కాబట్టి పెద్దగా ఇబ్బందేమీ లేదు.

అతణ్ని కూర్చోబెట్టి కాసేపు అవీ ఇవీ మాట్లాడాను. తర్వాత అతడి రాకకు ప్రత్యేకమైన కారణం ఏమైనా ఉందా అని అడిగాను.

"మీ ఇంట్లో గాంధీ చిత్రం పెయింటింగు ఉందిగా! అది అర్జంటుగా కావాలి!" అన్నాడు.

మా ఇంట్లో మాకు అక్కరలేని పెద్ద సామాను అది. మరొకరికి ఉపయోగపడితే సంతోషమే. కానీ దాంతో అతడికున్న అవసరమేమిటో నాకు అతడు చెప్పలేదు. చిత్రం లాగగానే మేకుతో సహా ఊడి వచ్చింది. అప్పుడు చూశాను - గోడలోకి ఆరంగుళాలు దిగబడి ఉంది. చిత్రాన్నికున్న రింగుని తప్పించి మళ్లీ ఆ మేకుని గోడలోకి దిగ్గొట్టాను.

రామదాసు ఆ చిత్రాన్ని రెండు చేతులతోనూ భారంగా పట్టుకుని, "వస్తాను, గురూ!" అంటూ వెళ్లాడు.

మర్నాటినుండి పిల్లలతో సైతం అందరమూ ఆ మేకుని మరింత స్వేచ్ఛగా బట్టలు తగిలించుకుందుకు వాడుకుంటున్నాం. కానీ అలవాటైపోయింది కాబట్టి దాన్ని 'గాంధీ మేకు' అనే వ్యవహరిస్తున్నాం.

రెండు రోజులు పోయాక మా వీధిలోనే రామదాసు కనిపించాడు. రిక్షాలో నేనిచ్చిన గాంధీ చిత్రాన్ని పెట్టి ఊరేగింపులా తీసుకు వెళ్తున్నాడు. చిత్రం ముందు అగరొత్తులు వెలుగుతున్నాయి. అతడు ఖద్దరు దుస్తులు ధరించాడు. నుదుటనో బొట్టుతో పవిత్రంగా కనిపిస్తున్నాడు. వెనకాల నలుగురో, అయిదుగురో అనుచరులు ఉన్నారు.

"ఏమిటి సంగతి?" అడిగాను.


" 'గాంధీ యువజన సేవాసమితి' అని ఒక సంస్థను ప్రారంభించాను!" అన్నాడు.

"సంతోషం!" అన్నాను.

"గాంధీగారి శిలావిగ్రహం నిర్మిద్దామని సంకల్పించాం!" అన్నాడు.

"ఇంకా సంతోషం!" అన్నాను.

"మీ కాలనీలో ముకుందంగారనీ... రిటైర్డు లెక్చరర్ ఉన్నారు కదా! ఆయనింటికి చందాకోసం వెళ్తున్నాం. నువ్వూ రా, తోడుగా ఉంటుంది!" అన్నాడు.



ముకుందంగారు నాకు బాగా తెలుసు. సేవా కార్యక్రమాలంటే అంతో ఇంతో చందా ఇవ్వడం ఆయనకు పరిపాటి.

నేను అతడితోపాటే వెళ్లాను.

ముకుందంగారు నన్ను చూసి పలకరించారు. మా అందర్నీ కూర్చోమన్నారు.

"ఏమిటి సంగతి?" అడిగారు.

నేను రామదాసుని పరిచయం చేశాను - "వీరు గాంధీజీ సేవాసమితి అధ్యక్షులు!"


"నమస్కారం. నా పేరు రామదాసు!"

## అవార్డుని తిరస్కరించిన ప్రకాష్‌రాజ్

కొంతమంది వ్యక్తులంతే...ఎప్పుడూ ఏదో ఒక సంచలనం సృష్టించి వార్తల్లో ఉంటారు. అందులో ప్రకాష్‌రాజ్ ఒకడు. 'అంతఃపురం' చిత్రంలో ఔట్‌స్టాండింగ్ పెర్‌ఫామెన్స్‌కి జ్యూరీ సభ్యులు అవార్డు ప్రకటించారు తనకూ, సౌందర్యకూ. అయితే 'అంతఃపురం' చిత్రం దర్శకత్వం వహించిన కృష్ణవంశీకి అవార్డు రాకుండా మిగతా ఎనిమిది మందికీ అవార్డులు రావడం శోచనీయం. అసలు కెప్టెన్ అంటూ లేకపోతే విజయవంతమైన యాత్ర ఎలాగవుతుందనీ, డైరెక్టర్ కృష్ణవంశీకి రాని అవార్డు, లేని అవార్డు తనకూ అవసరం లేదని సున్నితంగా తిరస్కరించాడు. దాంతో ఈ అవార్డుల ప్రహసనం పెద్ద సంచలనంగా ఇండస్ట్రీలో పరిణమించింది.

అదే విషయం ప్రస్తావన వచ్చినప్పుడు ప్రకాష్‌రాజ్ - "నో! నేను వివాదాలకు అతీతుడ్ని. అలాగని ఆత్మవంచన చేసుకోలేను. నాకు తెలిసింది నా జాబ్! మంచి జాబ్! ఆ జాబ్ చేసేందుకు దోహదపడిన టీచర్ ... గురువుగార్ని మరిచిపోవడం ఆత్మహత్యా సదృశం!" అన్నాడు భావగర్భితంగా.

-ఐ.ఆర్.



అన్నాడు రామదాసు.

"మీరిలా గాంధీ బొమ్మతో రావడానికి కారణం?" అడిగారు ముకుందం.

రామదాసు గొంతు సవరించుకున్నాడు. తర్వాత ప్రారంభించాడు. "గురువుగారూ! మన ఊరంతా మీరు చూసే ఉంటారు. మీరెప్పుడైనా గమనించారా? మన ఊళ్లో పెద్ద లోపం ఉంది!"

ముకుందంగారు కాసేపు ఆలోచించారు. "ఊరన్నాక చాలా లోపాలుంటాయి. ఇరుకైన రోడ్లూ, నీరు పారని డ్రైనీజీలూ ఇలా ..."

"ఇవన్నీ ఎలానూ ఉన్నాయనుకోండి, అతి ముఖ్యమైన లోపం గురించి అడుగుతున్నాను. అదేమిటో చెప్పండి!" అన్నాడు.

ముకుందంగారు నా వైపు ప్రశ్నార్థకంగా చూశారు.

"గాంధీ అండీ... గాంధీశిలా విగ్రహం మన ఊళ్లో లేదు!" కుండబద్దలు కొట్టినట్టు రామదాసు చెప్పాడు.

"గాంధీ విగ్రహం లేకపోవడం లోపమేమిటి? అది లేని ఊళ్లు దేశంలో చాలా ఉన్నాయి!" అన్నారు ముకుందం.

"అది కాదు, సుభాష్ బోస్‌ది ఉంది. సర్దారు పటేలుది ఉంది. కానీ గాంధీజీది లేదు!" అన్నాడు.

"లేకపోతే ఏం? గాంధీ ప్రజల మనసులో ఉన్నాడు. ఆయనకు శిలావిగ్రహాలు అవసరం లేదు. బోస్, పటేల్‌లను శిలావిగ్రహాలు లేకపోతే ప్రజలు మరిచిపోతారేమో కానీ, గాంధీకి అవసరం లేదు!"

"భలే చెప్పారు, సార్! అంతమంది మనసుల్లో ఉన్న వ్యక్తికి ఒక్క శిలావిగ్రహం ఉండొద్దూ! ఈ తరం సంగతి ఎలా ఉన్నా, రాబోయే తరం గాంధీని గుర్తుంచుకుంటారని గారంటీ ఏమిటి?"

"అయితే మీరు విగ్రహనిర్మాణానికి సంకల్పించారు!" అడిగారు ముకుందం.

"అవును."

"అయితే నేనేం చెయ్యాలి?" అడిగారు.

రామదాసు తాపీగా చెప్పాడు. "ఏమీ లేదు, శిలావిగ్రహనిర్మాణానికి దాదాపు ఇరవై వేల రూపాయల ఖర్చవుతుంది. మీ వంతు చందా... అహ... విగ్రహం కోసమే అనుకోకండి.... ఇది దేశంకోసం..."

నేను వారిద్దరి సంభాషణా వింటున్నాను. గాంధీ పేరు చెప్పుకుని పదవుల్లో వెలుగుతున్న నాయకులు ఊళ్లో చాలామంది ఉండగా, వారందరినీ వదిలి ఇలా సామాన్యుల మీదకు చందాలకు దండెత్తడం నాకు ఆశ్చర్యంగా ఉంది.

ఇదే ఆలోచన ముకుందంగారికీ వచ్చినట్టుంది. మొదట అనిష్టతను వ్యక్తం చేశారు. కానీ రామదాసు ఆయన్ని మరీ మొహమాటపెట్టి, బేరసారాలాడి చివరకు నాలుగు వందల రూపాయల చందాకు ఒప్పించాడు.

ముకుందంగారు చందా సొమ్ము ఇచ్చారు. అది తీసుకుని, "మీవంటి వాళ్లుండబట్టే దేశం ఇలాగైనా ఇంకా నడుస్తోంది!" అని మెచ్చుకున్నాడు రామదాసు. తర్వాత "గాంధీజీకీ జై! ముకుందంగారికీ జై!" అన్నాడు. వెనకాల వచ్చిన అనుచరులు వంత పాడారు. అక్కడనుండి కదిలారు.

మా కాలనీలో ఉన్న మిగతా ఇళ్లు, దుకాణాలు, కిళ్లీ బడ్డీలు సైతం తిరిగి దొరికినంత చందాలు వసూలు చేశాడు. నా దగ్గర వసూలు చెయ్యలేదు. ఆశ్చర్యమేముంది? నిలువెత్తు గాంధీ చిత్రాన్ని నేనే ఇచ్చానుగా!

సుమారు రెండు నెలల తర్వాత చినబజారు జంక్షన్‌లో గంధీ శిలావిగ్రహనిర్మాణం పూర్తయింది. పది అడుగుల ఎత్తు ఉన్న వేదికమీద ఏడడుగుల విగ్రహం. ఆకర్షణీయంగా ఉంది. దాన్ని ఛెయిర్మన్‌గారు ఆవిష్కరించారు. ఎమ్మెల్యేగారు శాంతి కపోతాన్ని ఎగురవేశారు. అన్ని మతాలవారూ ప్రపంచశాంతి కోసం ప్రార్థనలు చేశారు. ఊళ్లో చిన్నా, పెద్దా నాయకులంతా విగ్రహ వేదిక వద్ద అమర్చిన నిచ్చెన ఎక్కి గాంధీగారి పాదాలకు భక్తితో నమస్కరించారు. కొందరు ప్రముఖులు గాంధీగారి ఆశయాలను ప్రజలకు వివరించి చెప్పారు. సభాస్థలం అంతా 'మహాత్మా గాంధీకీ జై!' అంటూ నినాదాలతో మారుమోగిపోయింది. పురజనులు ఆ ఆవిష్కరణ మహోత్సవాన్ని సంతోషంగా తిలకించాధు.

ఇంతటి భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రామదాసు సంఘసేవకుడుగా మంచి గుర్తింపు పొందాడు. చాలామంది ప్రత్యేకించి అతన్ని ప్రశంసించారు.

మరో నెల రోజులు గడిచాయి. శిలావిగ్రహ ఆవిష్కరణ స్మృతులు మరుగున పడుతున్నాయి.

ఒకరోజు...

మా ఆఫీసు ప్యూను నరసయ్యకు కడుపునొప్పి వచ్చి హాస్పిటల్లో చేరాడు. అక్కడ అర్జంటుగా ఆపరేషను చేశారు. ఆ విషయం తెలుసుకుని అతడ్ని పలకరించడానికి వెళ్లాను.

నరసయ్య నా రాకకు సంతోషాన్ని ప్రకటించాడు. మాటల సందర్భంలో అన్నాడు- "డాక్టరుగారు ఆపరేషను ఫీసు మూడువేలవుతుందన్నారు. కానీ ఆ రామదాసుగారు డాక్టరు గారిచేత పదిహేను వందల రూపాలయకే ఒప్పించారు. ఆ రామదాసు చాలా మంచివారు. కష్టాలలో ఉన్నవాళ్లని ఆదుకుంటారు!" అన్నాడు.

రామదాసు మంచితనం గురించి ఆలోచించే

ఓపిక నాకు లేదు. కాసేపు నరసయ్యతో మిగతా విషయాలు మాట్లాడి డాక్టరుగారున్న గదిలోకి వెళ్లాను. ఆయనతో నాకు ఇంతకు ముందు పరిచయం ఉంది.

డాక్టరుగారిని నరసయ్య ఆరోగ్యం గురించి వివరాలడిగాను. ఆపరేషను అయిపోయింది కాబట్టి మరేం పర్వాలేదన్నారు. అందుకు థాంక్స్ చెప్పాను. మళ్లీ గుర్తొచ్చింది-"మూడు వేల రూపాయలవుతుందని చెప్పి సగం రేటుకే ఆపరేషను చేశారటగా! అందుకు చాలా థాంక్స్!" అన్నాను.

"సగం రేటుగా? అంటే పదిహేను వందలకా? నాకు ఆపరేషను ఫీజుకింద ఇచ్చింది వెయ్యి రూపాయలే!" అన్నారు డాక్టరుగారు.

ఇందులో ఏదో తిరకాసు ఉంది. వెయ్యి రూపాయలకే ఆపరేషను చేసినందుకు ఆయనకు థాంక్స్ చెప్పి గదిలోనుండి బయటకు వచ్చాను.

నరసయ్య దగ్గరకి వెళ్లాను-"ఆపరేషను ఫీజుకింద నువ్వెంత ఇచ్చావు?" అడిగాను.

"పదిహేను వందలు. స్వయంగా రామదాసుగారి చేతికిచ్చాను. ఆయనవల్లే డాక్టరుగారు ఆ ఫీజుకు ఒప్పుకున్నారు!" అన్నాడు నరసయ్య.

అంటే పదిహేను వందలు నరసయ్య దగ్గరనుండి వసూలు చేసి, డాక్టరుగారికి ఫీజుకింద వెయ్యి రూపాయలు మాత్రమే ఇచ్చాడు రామదాసు. అయిదు వందలు తను స్వాహా చేశాడు.

నాకు ఆశ్చర్యమేసింది. రామదాసు చేస్తున్న ప్రజాసేవలో ఇంత స్వార్థం ఉందా? గతంలో అతడు గాంధీగారి శిలావిగ్రహానికి చందాలు దండడం గుర్తొచ్చింది. ఎంత వసూలు చేశాడో ఎవరికి తెలుసు? ఎవరికీ అతను లెక్కలు చెప్పక్కరలేదు కూడా! నేనే నేరుగా అతన్ని అడుగుదామనుకున్నాను.

నరసయ్యతో మళ్లీ వస్తానని చెప్పి, రామదాసు ఇంటికి వెళ్లాను.

రామదాసు తీరుబడిగా కుర్ర కుర్చీలో కూర్చున్నాడు. తెల్ల పైజమా, తెల్ల లాల్చీ, నుదుటనో చిన్న విభూతి బొట్టుతో వెండి మేకులా మెరిసిపోతున్నాడు. నన్ను చూసి సాదరంగా ఆహ్వానించాడు. కుర్చీలో కూర్చోమన్నాడు. కూర్చున్నాను. ఎదురుగా గోడమీద గాంధీ చిత్రం నేనిచ్చిందే ఉంది. చిత్రానికి ప్లాస్టిక్ మల్లెపూల మాల తగిలించి ఉంది.

నేనూ ఆ చిత్రాన్ని చూస్తూంటే అతడన్నాడు-"గాంధీగారంటే నాకు చాలా గౌరవం. ఈ దేశంలో నాలాటివాళ్లకి చాలామందికి ఉపాధి కల్పించాడు!"

నేను అన్నాను-"నిన్నో విషయం చాలాకాలంగా అడగాలనుకుంటున్నాను!"

"ఏమిటి?" అడిగాడు.

"గాంధీగారి శిలావిగ్రహానికి నువ్వు వసూలు చేసిన చందా ఎంత? ఖర్చుపెట్టినదెంత?"

అతడు నావైపు ఆశ్చర్యంగా చూశాడు. "నిజం చెప్పమంటావా... నీ దగ్గర దాపరికం దేనికి? శిలా విగ్రహానికి దాదాపు అరవై వేల రూపాయలు వసూలయ్యాయి. అది తయారుచెయ్యడానికి ఇరవైవేలు మాత్రమే అయింది!"

"మరి మిగతా నలభై వేలూ ఏం చేశావు?" అడిగాను.

"ప్రజా సేవే ఊపిరిగా బతుకుతున్నవాణ్ని. నాకా మాత్రం లాభం లేకపోతే ఎలా?" అన్నాడు రామదాసు నవ్వుతూ.

నేను ఏమీ మాట్లాడలేకపోయాను.

అతడు గాంధీ చిత్రంవైపు చూపిస్తూ అన్నాడు-"ఆ గాంధీ గారి నీడలో నాలాంటి ప్రజా సేవకులు, రాజకీయనాయకులూ పుడుతూంటారు. ఈ రాజకీయాలు బాగా గిట్టుబాటుగానే ఉన్నట్టున్నాయి. నేనిలా ప్రజాసేవ చేస్తూ రాజకీయాల్లోనే స్థిరపడిపోదామని నిశ్చయించుకున్నాను. అంతా గాంధీగారి దయ!"

అతడి భవిష్యత్తు కళ్లముందు కదలాడింది. ప్రజా సేవ అనే పదాన్ని జనం మెదళ్లలోకి మేకులా దిగ్గొట్టబోతున్నాడు. అతడు ముందుముందు ఏ కౌన్సిలరుగానో, ఛైర్మన్‌గానో, ఎమ్మెల్యేగానో, అవకాశం వస్తే మినిస్టరుగా కూడా దర్శనమియ్యవచ్చు. దేశంలో అలా ఎదిగిన నాయకులు ఎందరో. వారిలో అతడు కూడా చేరుతాడు.

గోడమీదకు చూశాను. చిత్రంలోని గాంధీ నిస్సహాయంగా చూస్తున్నాడు. ఆ చిత్రం నాది. నేనిచ్చిన చిత్రం ఇలాంటి ప్రజా నాయకుడికి నీడనివ్వకూడదు. ఈ కళంకం దానికి అంటకూడదు.

"చూడు, రాందాసూ! మా పిల్లలు ఆ బొమ్మ కావాలని గొడవ చేస్తున్నారు. ఇచ్చేయగలవా?" అన్నాను.

"దానికేం, తీసుకెళ్లు! నేను మరో చిత్రాన్ని సంపాదించుకుంటానులే!" అంటూ తీసి ఇచ్చాడు.

దాన్ని స్వీకరించాను. నాలో ఏదో తెలియని ఆవేదన!

ఇంటికి తిరిగి వచ్చాక చిత్రాన్ని మళ్లీ యథాస్థానంలో పెట్టాను. గాంధీ మేకు ఆ చిత్రాన్ని మళ్లీ మామూలుగానే మోస్తున్నది. నాకు రామదాసు గుర్తొచ్చాడు. గాంధీ పేరును నిత్యం నాలుకమీద మోసే ఆ రామదాసు కూడా ఒక గాంధీ మేకు....

కాదా?

■

# ప్రవర్తనే గ్లామరు!

**'మ**నసులో మాట' చిత్రం షూటింగు జరుగుతోంది. కృష్ణారెడ్డి షాట్ ఓకే చేశారు. మహిమా చౌదరి చాలా స్పోర్టివ్‌నెస్, చాలా ఇంటెలిజెన్స్‌గా కనిపించింది.

**తెలుగు సినిమా అనుభవం ఎలా ఉంది?** అనే ప్రశ్నకు సమాధానంగా-

"సినిమా అన్నాక తెలుగు, హిందీ, తమిళం అన్నీ ఒకటే!" అంది మహిమ.

**తెలుగులో కంటిన్యూ అవడానికి ఎక్కువమంది హీరోయిన్లు ఆశపడతారు కదా! మరి మీరు అలా కంటిన్యూ అవ్వాలనుకోవడంలేదా?**

"అదేమిటీ... కంటిన్యూ అవ్వడమేమిటండీ? ఏ పరిశ్రమా ఏ ఒక్కరికీ ధారాదత్తం కాదు. అవసరాన్ని బట్టి సప్లయ్ ఉంటుంది. పాత్ర డిమాండ్‌ని బట్టి నటి అవసరం ఉంటుంది."

**మీలో ప్రస్తుతం ఉత్తరాది హీరోయిన్‌లతో పోల్చుకుంటే అంత గ్లామరు లేదు కదా! మరి గ్లామరు పాత్రలు నటించాలంటే ఎలా?**

"గ్లామరు పాత్రలంటూ ఉండవు. అర్థాలు మార్చేస్తున్నారీ సినిమావాళ్లు. ఏ మనిషికైనా అందాన్ని శాశ్వతంగా ఆపాదింపచేసేది అది వారి వారి ప్రవర్తనే! ప్రవర్తనే అసలు సిసలైన గ్లామరు. అంతకుమించి ఒళ్లు చూపించడం, అంగాంగ ప్రదర్శనలు చేయడం గ్లామరనుకుంటే సో సారీ!" అంది మొహమాటం లేకుండా.

-ఐ.ఆర్.

